మన.. ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం...

PUBLISHED FROM: Telangana & Andhrapradesh | సంపుటి : 01 | సంచిక : 251 | శనివారం | 03-10-2026 | ఎడిటర్ : పులిజ్వాల చంద్రకాంత్ | పేజీలు : 08 | వెల : 05/-





రేవంత్, కేటీఆర్ ఆస్తులపై విచారణ జరపాలి

ఎంపీ రఘునందన్ రావు డిమాండ్

- రేవంత్, కేటీఆర్ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు రఘునందన్ డిమాండ్
- సోమవారం లోగా లేఖ రాయాలని, లేదంటే తానే రాస్తానని వెల్లడి
- తన ఆస్తిపైనా విచారణకు సిద్ధమని ప్రకటించిన బీజేపీ ఎంపీ

2

ఎన్నికల కమిషన్ తీరు.. కంచే చేను మేసినట్టుంది : కోదండరాం

2





పాఠశాలల్లో అల్పాహార పథకం..

సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అల్పాహార పథకం ప్రారంభం
- సెంట్రలైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందాలు
- నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో వంటశాలల కోసం ముందుకొచ్చిన ప్రైవేటు సంస్థలు
- నవంబర్ 30 కల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- ఆహార నాణ్యత పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన

2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అమలు చేయనున్న అల్పాహార పథకం ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారు. డిసెంబర్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించేందుకు వీలుగా నవంబర్ 30 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పథకంలో భాగంగా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాలు నేడు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అత్యాధునిక వంటశాలల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌కు మద్దతుగా జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు ముందుకొచ్చాయి. నాగర్‌కర్నూల్‌లో కిచెన్ ఏర్పాటుకు జున్నా సోలార్ సిస్టమ్స్ తరపున సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ.



గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి

2

- గాంధీకి వ్యతిరేకంగా ఉన్న గాడ్సే భావజాలాన్ని తిప్పికొట్టాలి: భట్టి విక్రమార్క
- గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి
- గాడ్సే భావజాలాన్ని ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపు
- గాంధీ ఆశయాల స్ఫూర్తితోనే తమ ప్రజా ప్రభుత్వం పాలన అంతర్జాతీయ ప్రమాణాలతో
- యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు

వివక్ష లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ

మన ప్రజాపక్షం,హైదరాబాద్

గాంధీ జయంతిని పురస్కరించుకుని జాతిపిత మహాత్మా గాంధీకి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఘన నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాల స్ఫూర్తితోనే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, వివక్ష లేని సమాజ నిర్మాణమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గాడ్సే భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను వక్రీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం

రాష్ట్రంలో విద్యుత్ కొరత ఉండదు

మంత్రి కోమటిరెడ్డి హామీ

- ఇతర రాష్ట్రాల నుంచి 19,000 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడి
- యాదాద్రి థర్మల్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపేందుకు ప్రయత్నాలు
- కరవు పరిస్థితులపై ప్రతిపక్షాలు ఆనందపడుతున్నాయని విమర్శ
- నల్గొండకు 5,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని హామీ



2

మన ప్రజాపక్షం,హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు నిరంతరాయంగా సరఫరా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు. కరెంట్ కష్టాలు తలెత్తకుండా



2

కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై బండి సంజయ్ ఫైర్

- గాంధీ జయంతి వేళ..కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై బండి సంజయ్ ఫైర్
- గాంధీ ఆరాధించిన రాముడు ధనికుల దేవుడా అని కాంగ్రెస్‌ను నిలదీత
- గాంధీ ఆశయాలను ప్రధాని మోదీ నెరవేరుస్తున్నారని, నిజమైన వారసులు బీజేపీయేనని వ్యాఖ్య
- ఓటమి తర్వాత ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌పై ఘాటు విమర్శలు
- ఖైరతాబాద్ ఉపఎన్నికలో హిందూ ఓట్లను ఏకం చేసి బీజేపీని గెలిపిస్తామని ధీమా

హెచ్-1బీ వీసాలు పూర్తిగా రద్దు చేయాలి

'అమెరికన్ల ఉద్యోగాలను కొల్లగొడుతున్నారు'..జేడీ వాన్స్

- హెచ్-1బీ వీసా విధానాన్ని రద్దు చేయాలన్న అమెరికా
- ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కంపెనీలు తక్కువ జీతాలకు విదేశీయులను
- నియమించుకుంటున్నాయని ఆరోపణ
- ఇది అమెరికన్ల ఉద్యోగాలను నాశనం చేయడమేనని వ్యాఖ్య
- భారతీయ నిపుణులు ఎక్కువగా ఆధారపడే ఈ విధానంపై ఆందోళన
- వాన్స్ వ్యాఖ్యలకు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ బహిరంగ మద్దతు



2

మన ప్రజాపక్షం,ఢిల్లీ

అమెరికాలో ఉద్యోగాలు చేయాలనుకుంటున్న వేలాది మంది భారతీయ నిపుణులకు ఆందోళన కలిగించే పరిణామం

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ

టీజీ ట్రాన్స్‌కోలో 26 శాతం వాటాల విక్రయాన్ని ఆపాలని వినతి

ఇది విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు తొలి అడుగని ఆందోళన

కాంగ్రెస్ జాతీయ విధానాలకు ఇది విరుద్ధమని లేఖలో ప్రస్తావన

ప్రైవేటీకరణపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్న ట్రాన్స్‌కో



2

రేవంత్ రెడ్డికి చెమటలు పట్టిస్తాం

2

- కొడంగల్‌లో సభతో రేవంత్ రెడ్డికి చెమటలు పట్టిస్తాం: తలసాని
- కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ పెడతామన్న తలసాని
- సిరిసిల్లలో బలప్రదర్శన చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్న
- ఖైరతాబాద్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా



బీజేపీలో చేరిన సీరియల్ నటులు..

ఆహ్వానించిన రాంచందర్ రావు

- బీజేపీలో చేరిన స్వర్ణలత తదితర నటులు
- సామాన్యులను కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్టించుకోవడం లేదని రాంచందర్ రావు విమర్శ
- రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని వ్యాఖ్య



2

All are Continues Second Page

రేవంత్, కేటీఆర్ ఆస్తులపై
విచారణ జరపాలి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల విచారణ సవాళ్లు మరింత ముదురుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలలోని నేతలు దొంగలేనని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డి, కేటీఆర్ తమ ఆస్తులపై విచారణ కోరుతూ సోమవారం లోగా హైకోర్టుకు లేఖ రాయాలని రఘునందన్ సవాల్ విసిరారు. ఒకవేళ వారు స్పందించకపోతే, తానే స్వయంగా హైకోర్టుకు లేఖ రాస్తానని స్పష్టం చేశారు. అవసరమైతే ముగ్గురం కలిసి సిట్టింగ్ జడ్జికి విచారణ కోసం విజ్ఞప్తి చేద్దామని, తన ఆస్తులపైనా విచారణకు తాను సిద్ధమేనని ప్రకటించారు.ఇటీవల సిరిసిల్ల సభలో కేటీఆర్ ఆస్తుల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలు చేయగా, దానికి ప్రతిగా తమ ఇద్దరి కుటుంబాల ఆస్తులపైనా న్యాయ విచారణ జరిపించాలని కేటీఆర్ సవాల్ చేశారు. ఈ సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో ఇప్పుడు బీజేపీ కూడా ఈ అంశాన్ని తెరపైకి తేవడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

రాష్ట్రంలో విద్యుత్
కొరత ఉండేదు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.శుక్రవారం గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం, నల్గొండలోని తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఇతర రాష్ట్రాల నుంచి 19,000 మెగావాట్లకు పైగా విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో సుమారు ఐదు గంటల పాటు విద్యుత్, కరవు పరిస్థితులపైనే కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు. గతంలో తాను సబ్‌స్టేషన్లలోని లాగ్‌బుక్‌లను తనిఖీ చేసినప్పుడు, కొందరు ఆపరేటర్లు విద్యుత్ సరఫరాలో జరుగుతున్న వ్యత్యాసాలను అంగీకరించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. సింగరేణి బొగ్గు లింకేజీ, నైనీ బ్లాక్ సమస్యలను సత్వరమే పరిష్కరించి, బొగ్గు సరఫరాను పునరుద్ధరించేలా ప్రత్యేక దృష్టి సారించమన్నారు.నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి ద్వారా నియోజకవర్గానికి 5,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొనడంపై ప్రతిపక్షాలు రాజకీయానందం వ్యక్తం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధిస్తారని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి
హరీశ్ రావు లేఖ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలోని కీలక విద్యుత్ రంగ సంస్థల్లో వాటాల విక్రయం లేదా ప్రైవేటీకరణ ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖ రాశారు. టీజీ ట్రాన్స్‌కోలో 26 శాతం వాటాలను ఐపీఓ ద్వారా విక్రయించి నిధులు సమీకరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ జాతీయ నాయకత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రజాధనంతో నిర్మితమైన టీజీ ట్రాన్స్‌కో, రాష్ట్ర విద్యుత్ సరఫరా వ్యవస్థకు వెన్నెముక వంటిదని హరీశ్ రావు తన లేఖలో పేర్కొన్నారు. వేలాది కిలోమీటర్ల మేర విస్తరించిన విద్యుత్ లైన్లు, హై-వోల్టేజ్ సబ్‌స్టేషన్లతో కూడిన ఈ సంస్థ అత్యంత విలువైన ఆస్తి అని వివరించారు. ట్రాన్స్‌కోలో ప్రైవేట్ వాటాలకు అనుమతినిస్తే, భవిష్యత్తులో టీజీ జెన్‌కో, సింగరేణి, డిస్కమ్‌ల ప్రైవేటీకరణకు కూడా ఇది మార్గం సుగమం చేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాంగ్రెస్ పార్టీ 2019 ఎన్నికల మేనిఫెస్టో, 2023 రాయ్‌పూర్ తీర్మానాలకు విరుద్ధమని హరీశ్ రావు ప్రశ్నించారు. వ్యూహాత్మకంగా ప్రాధాన్యత లేని, నష్టాల్లో ఉన్న సంస్థల్లో మాత్రమే పెట్టుబడుల ఉపసంహరణకు కట్టుబడి ఉన్నామని గతంలో కాంగ్రెస్ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీ వంటి సంస్థలను ప్రైవేటీకరిస్తుంటే తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్, రాష్ట్రంలో అధికారంలోకి రాగానే అందుకు భిన్నంగా వ్యవహరించడం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని నిలదీశారు. విద్యుత్ సంస్థల యాజమాన్య హక్కులపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.కాగా, ప్రైవేటీకరణ, వాటాల విక్రయం లేదా పబ్లిక్ ఇష్యూపై ఇప్పటి వరకు ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని టీజీ ట్రాన్స్‌కో వర్గాలు వెల్లడించాయి.



పాఠశాలల్లో అల్పాహార పథకం..

మొదటి పేజీ తరువాయి

5.17 కోట్ల చెక్కును, వికారాబాద్‌లో కిచెన్ ఏర్పాటుకు చైన్ ల్యాబ్స్ ఇండియా తరఫున ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందజేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే ఆహారంలో కేలరీలను లెక్కించేందుకు ప్రత్యేక యాప్‌లను వినియోగించాలని సూచించారు. స్థానిక ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మెనూ ఉండాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం దీర్ఘకాలం కొనసాగేలా సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో పోషకాహారం విలువలను పెంచి, హాజరుశాతాన్ని మెరుగుపరచడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్రదాస్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డికి
చెమటలు పట్టిస్తాం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ పోరు మరింత తీవ్రమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే భారీ బహిరంగ సభ నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసురుతామని బీఆర్ఎస్ ప్రకటించింది.హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "కొడంగల్‌లో మేము పెట్టబోయే సభతో ముఖ్యమంత్రికి చెమటలు పట్టిస్తాం" అని ఆయన హెచ్చరించారు. సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి సభ ముగిసిన తర్వాత కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ ఉంటుందని తలసాని స్పష్టం చేశారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియోజకవర్గమైన సిరిసిల్లలో సభ నిర్వహించడాన్ని ఆయన ప్రస్తావించారు. సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా? అని ప్రశ్నిస్తూ... సిరిసిల్లలో బలప్రదర్శన చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఆ సభ వల్ల సీఎంకు రాజకీయంగా నష్టమే జరిగిందని అన్నారు.ఇదే సందర్భంగా, ఖైరతాబాద్ ఉపఎన్నికపై తలసాని పూర్తి ధీమా వ్యక్తం చేశారు. ఆ ఎన్నికలో బీఆర్ఎస్ వందకు వంద శాతం గెలుస్తుందని జోస్యం చెప్పారు. పార్టీ మారిన దానం నాగేందర్‌పై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, ఈసారి ఓటింగ్ శాతం కూడా పెరుగుతుందని అన్నారు. డబ్బులు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయరని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ నుంచి తమ పార్టీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడాన్ని కూడా తలసాని తప్పుబట్టారు. సభలో తాము చేయని దానికి, బయట జరిగిన వివాదానికి స్పీకర్‌కు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు.

గాడ్సే భావజాలాన్ని
తిప్పికొట్టాలి

మొదటి పేజీ తరువాయి

సిద్ధించేలా చేసిన గాంధీజీ ఆశయాలు సదా స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గాంధీజీ చూపిన మార్గంలోనే తమ ప్రభుత్వం పయనిస్తోందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులందరికీ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలనే ఉద్దేశంతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల'ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వివక్షకు తావులేని సమసమాజ నిర్మాణమే ప్రజా పాలన అంతిమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

బీజేపీలో చేరిన సీరియల్ నటులు..

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో బీజేపీలో పలువురు టెలివిజన్ సీరియల్ కళాకారులు చేరారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో టీవీ నటి వేములపల్లి స్వర్ణలతతో పాటు మరికొందరు సీరియల్ నటులు కాషాయ కండువా కప్పుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆ రెండు పార్టీలు ఒకరిపై ఒకరు అక్రమ సంపాదన ఆరోపణలు చేసుకోవడంలోనే మునిగిపోయాయని, సామాన్యుడు ఏం సంపాదించాడని ఎప్పుడైనా పట్టించుకున్నాయా అని ప్రశ్నించారు. వంద రోజుల్లో బీఆర్ఎస్ అవినీతిని బయటపెడతామని చెప్పిన కాంగ్రెస్, వెయ్యి రోజులు గడిచినా ఒక్కరినీ జైలుకు పంపలేకపోయిందని ఆయన ఎద్దేవా చేశారు.అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయని రాంచందర్ రావు ఆరోపించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ప్రీమియం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని, తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులను అరెస్ట్ చేయించిందని మండిపడ్డారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఖరితో ప్రజలు విసిగిపోయారని, రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వినోద రంగంలోని ప్రముఖులను చేర్చుకోవడం ద్వారా పార్టీ బలోపేతానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ చేరికలు జరిగాయి.

హెచ్-1బీ వీసాలు పూర్తిగా రద్దు చేయాలి

మొదటి పేజీ తరువాయి

చోటుచేసుకుంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ హెచ్-1బీ వీసా విధానంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విధానం పూర్తిగా విఫలమైందని పేర్కొన్న ఆయన, దానిని పూర్తిగా రద్దు చేయడానికి తాను మద్దతిస్తానని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు అమెరికాలో పనిచేస్తున్న, పనిచేయాలని ఆశిస్తున్న భారతీయ టెక్కీలలో తీవ్ర చర్చకు దారితీశాయి.ఎయిర్ ఫోర్స్ టూ విమానంలో ప్రముఖ వ్యాఖ్యాత జాక్ పోసోబిక్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జేడీ వాన్స్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ కంపెనీలు, అకౌంటింగ్ సంస్థలతో పాటు ఇతర యాజమాన్యాలు ఈ వీసా విధానాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. అమెరికన్ ఉద్యోగుల స్థానంలో తక్కువ జీతాలకు విదేశీ కార్మికులను నియమించుకోవడానికి హెచ్-1బీ వీసాలను ఒక సాధనంగా వాడుకుంటున్నారని మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన ఒక ఉదాహరణను కూడా ప్రస్తావించారు. "ఒక అమెరికన్ అకౌంటెంట్ ఏడాదికి 60,000 డాలర్ల జీతం తీసుకుంటుంటే, అతని స్థానంలో హెచ్-1బీ వీసాపై వచ్చిన విదేశీయుడిని 45,000 డాలర్లకే నియమించుకుంటున్నారు. ఇది అమెరికన్ ఉద్యోగాలను నాశనం చేయడమే కాకుండా, అమెరికా ప్రజలను మోసం చేయడమే అవుతుంది" అని వాన్స్ వ్యాఖ్యానించారు. అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులను దేశంలోకి తీసుకురావాలనే అసలు ఉద్దేశం దెబ్బతింటోందని ఆయన అన్నారు.ఈ విధానం అమల్లో ఉన్నంత వరకు అమెరికన్ ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని వాన్స్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఈ వ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడం అసాధ్యమని భావించిన తర్వాత, గతంలో ట్రంప్ ప్రభుత్వం కొన్ని కొత్త హెచ్-1బీ పిటిషన్లపై అధిక ఫీజులు విధించే చర్యలు చేపట్టిందని గుర్తుచేశారు. అయితే, ఈ ఫీజుల విధింపు న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంది.

భారతీయ టెక్కీలకు షాక్!

అమెరికాలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన వృత్తులలో విదేశీయులను నియమించుకోవడానికి హెచ్-1బీ వీసాలు అనుమతిస్తాయి. ముఖ్యంగా భారతీయ ఐటీ నిపుణులు ఈ వీసాలపైనే అధికంగా ఆధారపడి ఉన్నారు. ఇప్పుడు ఉపాధ్యక్షుడి స్థాయి నుంచి దీనిని రద్దు చేయాలనే వ్యాఖ్యలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. వాన్స్ వ్యాఖ్యలకు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ బహిరంగంగా మద్దతు తెలపడం ఈ అంశానికి రాజకీయ ప్రాధాన్యతను మరింత పెంచింది. ఈ పరిణామాల నేపథ్యంలో హెచ్-1బీ వీసా భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకున్నాయి.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై
బండి సంజయ్ ఫైర్

మొదటి పేజీ తరువాయి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం గాంధీ జయంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జమ్మికుంటలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధీ వారసత్వం తమదేనని చెప్పుకునే నైతిక అర్హత ఆ పార్టీలకు లేదని ఆయన విమర్శించారు. శ్రీరాముడిని "ధనికుల దేవుడు"గా అభివర్ణించిన కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.నిత్యం 'రామ' నామాన్ని జపించిన గాంధీ ఆరాధించిన రాముడు, కేవలం ధనికులకే దేవుడా, లేక ప్రజలందరి దేవుడా? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలను బండి సంజయ్ ప్రశ్నించారు. గాంధీజీ సత్యం, ధర్మం, న్యాయంతో కూడిన సనాతన ధర్మాన్ని పాటించారని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్, వారసత్వ రాజకీయాలు, అవినీతి, హిందూత్వ వ్యతిరేకత విధానాలతో నడిచే "ఇటలీ నేషనల్ కాంగ్రెస్" అని, దీనిని నడిపిస్తున్నది "డూప్లికేట్ గాంధీ కుటుంబం" అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే హిందూ సమాజాన్ని విభజించే కుట్రలు చేస్తోందని విమర్శించారు.మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కూడా బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమై గాంధీ, అంబేద్కర్ వంటి జాతీయ నేతల జయంతి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ఓటమి అనంతరం ప్రజా జీవితానికి దూరమైన కేసీఆర్, ప్రపంచంలోనే అత్యంత అహంకారపూరిత నాయకుడని దుయ్యబట్టారు. గాంధీ కలలు కన్న రామరాజ్యం, స్వచ్ఛ భారత్ వంటి ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం నెరవేరుస్తోందని, గాంధీకి నిజమైన వారసులు తామేనని ఆయన స్పష్టం చేశారు.త్వరలో జరగనున్న ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికను ప్రస్తావిస్తూ, ఈ ఎన్నిక రావడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని సంజయ్ ఆరోపించారు. ఆ నియోజకవర్గంలోని 2 లక్షల మంది హిందూ ఓటర్లను విస్మరించి, కేవలం 32,000 ముస్లిం ఓట్లపైనే కాంగ్రెస్ ఆశలు పెట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసినా ప్రజలు వారిని తిరస్కరిస్తారని, ఖైరతాబాద్‌లో హిందూ ఓటర్లను ఏకం చేసి బీజేపీని గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. "డబుల్ ఇంజిన్" సర్కారుతోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆయన పునరుద్ఘాటించారు.o

ఎన్నికల కమిషన్ తీరు.. కంచే చేను మేసినట్టుంది

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్, అక్టోబర్ 2: కంచే చేను మేసినట్టు.. ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని టీజేఏసీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. ఈసీ అక్రమాల నేపథ్యంలో అవకతవకలతో జరుగుతున్న 'సర్' ప్రక్రియను ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాజ్యాంగం ఎన్నికల సంఘానికి స్వతంత్ర్య ప్రతిపత్తి కల్పించిందని.. కానీ కమిషన్ మాత్రం అధికారంలో ఉన్నవారు చెప్పినట్టు చేస్తోందని కోదండరాం ఆరోపించారు. ఈసీ.. సమావేశాలు నిర్వహించకుండా, రాజ్యాంగ విరుద్ధంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఇలా చేస్తే ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటాయన్నారు. ఓటు హక్కు ద్వారానే పౌరుల హక్కులను కాపాడగలమని.. అటువంటి ఓటుహక్కును ఎన్నికల కమిషన్ ఇష్టానుసారంగా తొలగిస్తోందని విమర్శించారు. అవకతవకలతో జరుగుతున్న 'సర్' ప్రక్రియను ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో పని విధానం ఉండాలన్నారు. ప్రజల హక్కులకు భంగం కలిగితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.



కల్వకుర్తి పట్టణంలో మహాత్మ గాంధీజీ విగ్రహ ఆవిష్కరణ

ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు జూపల్లి,అడ్లూరి లక్ష్మణ్
ముఖ్య అతిథులుగా ఎంపి,ఎమ్మెల్యే,కలెక్టర్,మున్సిపల్ చైర్ పర్సన్

కల్వకుర్తి,మన ప్రజాపక్షం:
జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ కలిసి ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. జాతిపిత మహాత్మా గాంధీజీ దేశ స్వాతంత్ర్య సాధన కోసం చేసిన పోరాటాన్ని, ఆయన అనుసరించిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ సిద్ధాంతాలను స్మరించుకున్నారు.గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రులు పేర్కొంటూ ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ శాంతి, సౌభ్రాతృత్వం, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల,ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



గాంధీ ఆశయాలతో ముందుకు సాగుదాం

నిర్మల్,మన ప్రజాపక్షం:
గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలోని గాంధీ పార్కులో మహాత్మా గాంధీ విగ్రహానికి నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావుతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అప్పాల గణేష్ చక్రవర్తి మాట్లాడుతూ మహాత్మా గాంధీ శాంతి, అహింసా మార్గంలో దేశాన్ని నడిపించి, స్వాతంత్ర్య ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించారని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీకి ఘన నివాళులు

మహబూబ్ నగర్, మన ప్రజాపక్షం:
జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (ఏఆర్) సురేష్ కుమార్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ (ఏఆర్) సురేష్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి మార్గాలను ఆచరించి దేశ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించారని తెలిపారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలు నేటికీ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పీ రమణారెడ్డి, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, ఆర్ఎస్ఐ లు, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి చిన్నారుల ఆరోగ్యకర ఎదుగుదలకు,తొలిముద్ద' దోహదం

కల్వకుర్తిలో కార్యక్రమాన్ని ప్రారంభించిన, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు

కల్వకుర్తి, మన ప్రజాపక్షం:చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి, వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తొలిముద్ద' కార్యక్రమాన్ని కల్వకుర్తి పట్టణంలోని 7వ వార్డు హరిజనవాడ కాలనీలోని 2వ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, డీఆర్ఓ పాండుతో కలిసి ఎంపీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.తొలిరోజు అంగన్వాడీ చిన్నారులకు కిచిడీ, ఉప్మా, ఉడకబెట్టిన గుడ్లను అందించారు. చిన్నారులకు రుచికరమైన, పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక వికాసానికి అవసరమైన పోషకాలను అందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ చిన్నారుల పోషణ అనేది భవిష్యత్ తరాల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశమన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పోషకాహార కార్యక్రమాలు ప్రతి అర్హుడైన



చిన్నారికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడీల నుండి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం కార్యక్రమాలను అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపీ సందర్భంగా తెలిపారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు కార్యక్రమం పూర్తి ప్రయోజనం అందేలా స్థానికంగా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రత,పోషకాహారంపై తల్లిదండ్రుల్లో కూడా అవగాహన పెంచాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించే కేంద్రాలుగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ 'తొలిముద్ద' కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అందించే ఆహారం నాణ్యత, పరిమాణం, మెనూ అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పంపిణీ ప్రక్రియలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, పోషక స్థాయిని గుర్తిస్తూ అవసరమైన సేవలను అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చిన్నారులకు ఇంటి వద్ద కూడా పోషక విలువలు కలిగిన ఆహారం అందించడంపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ ల్లో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల సంబంధిత శాఖల అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

మఖ్తల్, మన ప్రజాపక్షం:నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని మక్తల్ మున్సిపాలిటీతో పాటు కృష్ణ మండలం హిందూపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి చేసిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చూపిన మార్గం దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. సత్యం, అహింస, శాంతి అనే సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు.గాంధీజీ కేవలం స్వాతంత్ర్య



సమరయోధుడే కాకుండా, సమాజంలో సమానత్వం, సామరస్యం, పరిశుభ్రత, స్వావలంబన, గ్రామ స్వరాజ్యం వంటి విలువలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు.సత్యం, అహింసతో కూడిన గాంధీజీ మార్గం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా శాంతియుత మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలనే సందేశాన్ని ఆయన అందించారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు.అలాగే దేశ సమగ్రత, ఐక్యత కోసం గాంధీజీ చేసిన కృషిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సేవా మార్గాలను ఆదర్శంగా తీసుకుని ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఎండి సోఫీ, బాల్ రెడ్డి,ఉమేష్,భీమేష్,పరశురాం, ఎల్. భీమేష్, చెన్నకేశవులు,బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర, దేశాభివృద్ధి సాధ్యం

ఆశా, అంగన్‌వాడీ, ఆర్‌పీలు, మహిళా సంఘాల ప్రతినిధుల సేవలు అభినందనీయం
ఎంపీ డీకే అరుణ, జిల్లా కలెక్టర్ ప్రియాంక

నారాయణపేట, మన ప్రజాపక్షం:
ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్న ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, అంగన్‌వాడీ ఆయాలు, ఆర్‌పీలు, మహిళా సంఘాల ప్రతినిధుల సేవలు అభినందనీయమని పాలమూరు ఎంపి డీ కే అరుణ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవా–ప్రజల సేవ ద్వారా దేశ సేవా సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, ఆర్పిల కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఎంపీ డీకే అరుణ, జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ, కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్యం, పోషకాహారం, టీకాలు,పారిశుధ్యంపై అవగాహన కల్పించడంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గర్భిణి ఆరోగ్యంగా ఉంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని,చిన్నారులకు బాల్య దశ నుంచే పోషకాహారం, ఆరోగ్యం, విద్యపై శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రాథమిక విద్య, ఆటల ద్వారా అభ్యసనకు అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తున్న సిబ్బంది సేవలను అభినందించారు. ప్రతి కుటుంబం తమ పిల్లలను పాఠశాలలకు పంపించి నాణ్యమైన విద్య అందించేలా



తల్లిదండ్రుల్లో అవగాహన పెరగడం సమాజంలో వచ్చిన సానుకూల మార్పుకు నిదర్శనమన్నారు.మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనలో పారిశుధ్యం,పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రజలు,అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.మహిళా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక అవగాహన కల్పిస్తూ, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ఆర్‌పీలు, సంబంధిత సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు.ప్రతి మహిళ ఆర్థికంగా స్వావలంబన సాధించి, ఆత్మవిశ్వాసంతో కుటుంబాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్లేలా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది తమ వేతనాలు, ఇతర సమస్యలను కార్యక్రమంలో ప్రస్తావించగా, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ప్రభుత్వ



పథకాల అమలులో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆర్‌పీలు, బూత్ లెవల్ అధికారులు తదితరులు కీలకంగా పనిచేస్తున్నారని, వారికి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. మహాత్మా గాంధీ జయంతి రోజున అంగన్ వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్పిలను సన్మానించడం జరుగుతుందని ఆమె తెలిపారు.గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. 'వికసిత్ భారత్–2047' లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, రైతుల సంక్షేమం, పట్టణాభివృద్ధి తదితర రంగాల్లో సమష్టిగా కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, డీడబ్ల్యూఓ రాజేందర్ గౌడ్, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ సిద్ధప్ప, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు విమల, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు రామయ్య గౌడ్, బీజేపీ రాష్ట్ర, జిల్లా పార్టీల ముఖ్య బాధ్యులు,నాయకులు పాల్గొన్నారు.

గాంధీ–శాస్త్రి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

సత్యం, అహింస మార్గంలో గాంధీజీ... జై జవాన్-జై కిసాన్‌తో శాస్త్రి
మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలి: జిల్లా ఎస్పీ

నారాయణపేట, మన ప్రజాపక్షం:
జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీసు అధికారులు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సత్యం, అహింసను నమ్మి వాటినే ఆయుధాలుగా చేసుకుని భారత స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించారని తెలిపారు.గాంధీజీ కలలుగన్న మాదకద్రవ్యాలు, మద్యపానం లేని సమాజం, మహిళలకు భద్రతతో కూడిన స్వేచ్ఛ, గ్రామీణాభివృద్ధి సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా కృషి చేయాలని ఎస్పీ సూచించారు.అదేవిధంగా లాల్ బహదూర్ శాస్త్రి "జై జవాన్-జై కిసాన్" నినాదంతో దేశ రక్షణకు సైనికులు, దేశ ఆహార భద్రతకు రైతులు అందిస్తున్న సేవలను దేశానికి చాటిచెప్పారని అన్నారు. నిజాయితీ, నిరాడంబరత, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన శాస్త్రి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.మహనీయుల జీవితాలు, ఆశయాలను స్మరించుకోవడంతో పాటు వాటిని నిత్య జీవితంలో ఆచరించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు మహేష్, నల్లపు లింగయ్య సీఐలు శివ శంకర్, రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు, ఆర్ఐ విజయ్ భాస్కర్, సాయుధ దళ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను

నారాయణపేట,మన ప్రజాపక్షం:
మహాత్మాగాంధీ జీవన విధానం, ఆయన ఆచరించిన సత్యం, అహింస, సహనం, నిరంతర కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను జ్యోతి ప్రజ్వలన చేసి,మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ త్వరగా ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నారని, అయితే మహాత్మాగాంధీ తన జీవితంలో ఎప్పుడూ స్వల్ప మార్గాలను ఆశ్రయించకుండా న్యాయబద్ధమైన మార్గంలో, ఓర్పుతో, నిరంతరం పోరాడారని తెలిపారు.స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమం, విదేశీ వస్త్రాల బహిష్కరణ వంటి ఉద్యమాలు ఒక్కరోజులో విజయవంతం కాలేదని అన్నారు. గాంధీజీ తాను విశ్వసించిన సిద్ధాంతాలకు కట్టుబడి నిరంతరం చేసిన కృషి, ప్రజలను చైతన్యపరిచిన ఫలితంగానే ఆ ఉద్యమాలు విజయవంతమయ్యాయని పేర్కొన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక కష్టాలు, జైలు శిక్షలు ఎదురైనా గాంధీజీ తన లక్ష్యాన్ని, సిద్ధాంతాలను విడిచిపెట్టకుండా పోరాటాన్ని కొనసాగించారని తెలిపారు. ఆయన జీవితం నుంచి నేటి యువత స్ఫూర్తి పొందాలని, లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలను అధిగమిస్తూ నిరంతరం కృషి చేస్తే ఆశించిన ఫలితాలను సాధించవచ్చని అన్నారు. నిత్య జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లు, సమస్యలు, అవరోధాలను ధైర్యంగా ఎదుర్కొంటూ తమ లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ నిరంతరం



శ్రమించాలని అదనపు కలెక్టర్ సూచించారు.మహాత్మాగాంధీ ఆశయాలు, ఆదర్శాలను భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ రాజేందర్ గౌడ్, కలెక్టరేట్ ఏఓ అనిల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరువు పరిస్థితులవల్ల, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పనకై 2 లక్షల కోట్లు కేటాయించాలి


నారాయణపేట, మన ప్రజాపక్షం:నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఏఐపికెఎంఎస్ నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐపికెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు సలీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీల కుపని కల్పించుటకై మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంఎన్ఆర్ఈజిఏ 2006 ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం పేరు మార్చి వేయడం విద్దారమన్నారు నేడు గాంధీ జయంతి, జరుపుకోవడం ఒకవైపు మరొకవైపు గ్రామీణ కూలీలు,పేదలు ఆకలితో ఉంటే, గ్రామీణ్ రోజ్గార్ ఎక్కడ? గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమా అని ప్రశ్నించారు,నిధులు కోత విధించి కొత్తగా మోదీకేంద్ర ప్రభుత్వం వీబీ జి రాంజి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజుగార్, అండ్ అజివిక మిషన్ గ్రామీణ్



పథకాన్ని ప్రవేశపెట్టి పనులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ నేడుకరువు క్షమా పీడిత ఏర్పడిన పరిస్థితుల్లో వ్యవసాయ కార్మికులకు గ్రామీణ ప్రాంతాల్లో పని గ్యారంటీ లేదు. నిధులను తగ్గించి వేసింది. పని కోరిన ప్రతి కార్మికుడికి గ్రామీణ ప్రాంతంలో,పని దినాలు 200 రోజులకు,కూలి700 పెంచాలని డిమాండ్ చేశారు. ఎల్ ని నో తుఫాను, ప్రభావాన్ని ఎదుర్కొనేటందుకు కొరకు ప్రత్యేక ప్యాకేజ్ కింద రెండు లక్షల కోట్లు రూపాయలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఈనెల 12 వేల రూపాయలను చెల్లించాలని , కూలీలకు 150 రోజుల పని కల్పించాలని,డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ ఏకపక్ష విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.తప్పు ఒప్పుకున్న అధికారి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. అధికారి, ప్రజల హక్కులను కాలరాయడమేనని రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కోటి చెన్నప్ప, వెంకట రాములు, కోశాధికారి మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వై.రాజు, ఉపసర్పంచి గోవర్ధన్ రెడ్డి, అరుణోదయ అంజి,గణేష్, కొండప్ప,వ్యవసాయ కూలీలు నారాయణ, కుర్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా విశ్రాంత ఉద్యోగుల
సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

అచ్చంపేట, మన ప్రజాపక్షం:అచ్చంపేట డివిజన్ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో జాతిపిత మహాత్మా గాంధీ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి గారుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించామని సంఘం అధ్యక్షులు సురేందర్ రెడ్డి తెలిపారు. మహాత్మా గాంధీ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించామన్నారు. ఈ సందర్భంగా వారిద్దరి గురించి మరియు గాంధీ జీవిత చరిత్ర గురించి తెలుపుతూ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అక్టోబర్ 2.1869 లో జన్మించాడన్నారు. ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన నాయకులలో అగ్ర గన్నుడన్నారు. ప్రజలు అతన్ని మహాత్ముడు అని జాతిపిత అని గౌరవిస్తారన్నారు. సత్యం, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత ములల న్నారు.సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అతని ఆయుధాలు అన్నారు.కొళాయికట్టి, చేత కర్ర బట్టి,నూలు వడికి,మురికి వాడలు శుభ్రం చేసి అన్ని మతాలు, కులాలు ఒకటే అని చాటారన్నారు. 1918లో చంపారణ్ ఖేడ్ సత్యాగ్రహాలు నిర్వహించారన్నారు.ప్రజలను చైతన్యవంతులుగా చేయడం, చదువు సంస్కారం పెంచడం,జాతి వివక్షత విడనాడమూ, అన్యాయాన్ని ఖండించడము, ఈ సత్యాగ్రహములో భాగం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉక్కుమనిషిగా పేరోందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గాంధీకి కుడి భుజంగా నిలిచాడు. అతని నాయకత్వంలో వేలాదిక ప్రజలు సర్కార్ దౌర్జన్యాలకు ఎదురు నిలిచి జైలుకు తరలి వెళ్లారన్నారు. సమాజంలో



అశాంతిని రేకిస్తున్నారనే నేరంపై అతని అరెస్టు చేసినప్పుడు జనంలో పెద్ద ఎత్తున నిరసన పెల్లు బికిందన్నారు. చివరకు ఒత్తిడికి తలోగ్గి నరైన కొనుగోలు ధరలు చెల్లించడానికి, పన్నులు తగ్గించడానికి ఒప్పందాలు కుదిరాయన్నారు. ఖైదీలు విడుదలయ్యార న్నారు. ఈ కాలంలోనే గాంధీని ప్రజలు ప్రేమతో బాబు అని మహాత్ముడని పిలుచుకొన సాగారన్నారు. స్వదేశీ,విదేశీ వస్తువులను బహిష్కరించడము, నూలు వడకడము, ఖద్దరు ధరించడం, విదేశీ విద్యను బ్రిటిష్ సత్కారాలను తిరస్కరించడం వీటివల్ల ఉద్యమంలో క్రమశిక్షణ పెరిగింది అన్నారు.మహిళలు మరింతగా ఉద్యమానికి దగ్గరయ్యరన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రభావాలకు అవకాశం పెరిగిందన్నారు. ఆత్మబిమానము, ఆత్మవిశ్వాసము, వెల్లువిరిసాయన్నారు.శ్రమకు గౌరవాన్ని ఆపాదించడం అన్నిటికంటే ముఖ్యమైన ఫలితం అన్నారు. ఏదైతే అన్యాయమో దానికి ఏమాత్రం సహకరించకపోవడం ప్రభుత్వానికి పాలించే హక్కు లేనందున దానికి పనులు కట్టరాదన్నారు.వారి చట్టాలను ఆమోదించరాదు అన్నారు.ఈ ఉద్యమానికి మంచి స్పందన లభించందన్నారు. 1922లో ఉత్తరప్రదేశ్ చౌరి చౌవురాలో ఉద్రేకాలు పెల్లుబికి హింస చెలరేగి ఉద్యమం అదుపుతప్పుతుందని గ్రహించిన గాంధీ దాని వెంటనే నిలిపివేశారన్నారు. గాంధీ దృష్టిలో స్వాతంత్రం అంటే పరిపూర్ణమైన వ్యక్తి వికాసానికి అవకాశం అన్నారు. అంటరానితనం ఉన్నచోట, మురికి వాడలున్న చోట, హిందూ ముస్లింలు తగులాడుకుంటున్న చోట, స్వాతంత్రము ఉందనుకోవడంలో అర్థం లేదన్నారు. గాంధీ ప్రవేశపెట్టిన ఆలోచన సరళి వల్లనే భార తీయులు గర్వింపదగిన ఆధునిక భావాలు, విలువలు ఈరోజు సాధారణ జీవన సూత్రాలుగా పాదుకున్నాయాని మనం గ్రహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు మంతటి నారాయణ, ప్రధాన కార్యదర్శి అశోక్ ప్రసాద్, ఉపాధ్యక్షులు పుష్ప, జాయింట్ సెక్రెటరీ రామస్వామి, జిల్లా అసోసియేట్‌అధ్యక్షులు జంగి రెడ్డి,నరేందర్ రెడ్డి, నరసింహయ్య, సింగోటం, ఎన్ రామస్వామి, జగాల్ రెడ్డి, సుధాకర్ శెట్టి, జైపాల్ రెడ్డి, హనుమంతు, చంద్రయ్య, చిన్నయ్య,దివాకర్, బాలయ్య,బురా నొద్దీన్, కృష్ణయ్య ఆనందం, ప్రభాకర్ నరసింహారెడ్డి, సాయికుమార్,పరుశయ్య,ప్రభాకర్, నరసింహారెడ్డి, సాయికుమార్, కుమారస్వామి, లక్ష్మన్ శాస్త్రి, వెంకటరెడ్డి, మురళి, రాములు, గోపాల్, జహంగీర్ నాయక్, మొదలుగు వారు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై
తప్పుడు ప్రచారాలకు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి స్పష్టీకరణ

సూర్యాపేట,మన ప్రజాపక్షం:నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నా పేరును పార్టీ అధిష్ఠానం అధికారికంగా ప్రకటించింది. పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ, కాంగ్రెస్ అభ్యర్థిగా నేను ఎన్నికల బరిలో నిలుస్తున్నాను.అయితే నా అభ్యర్థిత్వంపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. టికెట్ అడగలేదు, ఎమ్మెల్సీగా పోటీ చేయడానికి సిద్ధంగా లేరు, చేతులెత్తేశారు, యూ టర్న్ తీసుకుంటున్నారు, అంటూ ప్రచారం చేయడం పూర్తిగా అవాస్తవం.నేను ఎప్పుడూ



ఎమ్మెల్సీ ఎన్నికల నుంచి తప్పుకుంటానని చెప్పలేదు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయడం నా స్పష్టమైన సరియిన నిర్ణయం.పార్టీ నాకు అప్పగించిన బాధ్యతను పూర్తి నిబద్ధతతో స్వీకరిస్తున్నాను. పట్టభద్రులు, యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీ, ప్రభుత్వం మరియు సంబంధిత వేదికల దృష్టికి తీసుకెళ్లడం నా ప్రధాన లక్ష్యం అని ఆయన అన్నారు.నా దీర్ఘకాలిక రాజకీయ లక్ష్యాల గురించి నేను గతంలో చెప్పిన విషయాలను ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలతో ముడిపెట్టి వక్రీకరించడం సరికాదనీ, ప్రస్తుతం నా ముందున్న బాధ్యత ఒక్కటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి, పట్టభద్రుల సమస్యలకు బలమైన ప్రాతినిధ్యం వహించడం.ఇక "రెండు సీట్లు రెడ్లకే ఇవ్వడంతో బీసీ వర్గాల్లో ఆగ్రహం వచ్చిందని, అందుకే కాంగ్రెస్ అభ్యర్థిని మార్చబోతోందని" చేస్తున్న ప్రచారానికి కూడా ఎలాంటి ఆధారం లేదు. సామాజిక వర్గాల మధ్య విభేదాలు సృష్టించే విధంగా ఊహాగానాలను ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యం అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నేను ఎన్నికల బరిలో ఉన్నాను. పట్టభద్రుల ఆశీస్సులతో ముందుకు సాగుతాను.ప్రచారం చేసేవారు ఏం చెప్పినా, ఎన్ని చేసినా నా వైఖరి స్పష్టమైనది కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. పట్టభద్రుల సమస్యల కోసం పోరాడుతాను. ప్రజల తీర్పును గౌరవిస్తాను.



ప్రతి సమస్యను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలి

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనకు ప్రజల భాగస్వామ్యం కీలకం

ఉట్నూర్,మన ప్రజాపక్షం:
జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఉట్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.గాంధీజీ సత్యం, అహింసతో పాటు గ్రామ స్వరాజ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని ఎమ్మెల్యే అన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సమస్యలను గ్రామసభలో చర్చించి, ప్రజల భాగస్వామ్యంతో పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హతలు, ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలని అన్నారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి అవకాశాలు తదితర అంశాల్లో అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్యం, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను కూడా గ్రామసభ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి జరిగినప్పుడే గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారం అవుతుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



గాంధీ జయంతి మరియు గ్రామ సభకు 'జిపిఓ' గైర్హాజరు..మండిపడ్డ గ్రామస్థులు

ఉప్పునుంతల, మన ప్రజాపక్షం:
ఉప్పునుంతల మండలం కంసానిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గాంధీ జయంతి,గ్రామ సభకు మండల గ్రామ పంచాయతీ అధికారి ఉమా (జిపిఓ) గైర్హాజరు కావడంపై స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామంలోని పెండింగ్ అభివృద్ధి పనులు,నిధుల వినియోగం,మరియు ప్రజా సమస్యలపై చర్చించేందుకు ఈ సభను ఏర్పాటు చేశారు.ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సర్పంచ్, వార్డు సభ్యులు,మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో సభకు చేరుకున్నారు.అయితే, సభకు హాజరై నివేదికలు సమర్పించాల్సిన జిపిఓ కనీసం ముందస్తు సమాచారం లేకుండా రాకపోవడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది.అధికారి లేకపోవడంతో సమస్యల పరిష్కారంపై ఎలాంటి స్పష్టత రాలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామ సభలకు అధికారులు తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉండగా, ఇలాంటి బాధ్యతారాహిత్యం తగదని వార్డు సభ్యులు పేర్కొన్నారు.ఉన్నతాధికారులు స్పందించి సదరు అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని,త్వరలోనే మరోసారి గ్రామ సభను నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేశారు.



మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించిన జిల్లా అదనపు ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం :
భారత స్వాతంత్ర్య సమరయోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ మహాత్మా గాంధీజి అందించిన అహింస, సత్యం, శాంతి మార్గాలు నేటి సమాజానికి, పోలీస్ వ్యవస్థకు ఎంతో మార్గదర్శకం. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అలవరచుకోవాలి. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజా సేవకు పోలీసులు నిబద్ధతతో కృషి చేయడమే గాంధీజీకి మనం ఇచ్చే నిజమైన నివాళి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ జగన్, ఎస్ఐలు రమేష్, శ్రీనివాస్, ఆర్ఎస్ఐలు ప్రశాంత్, గౌస్ పాషా, శివాజీలతో పాటు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లింబా బి గ్రామంలో విషాదం:విద్యుత్ షాక్ తో'బసవన్న' మృతి

కన్నీటి వీడ్కోలు పలికిన గ్రామస్తులు

కుంటాల,మన ప్రజాపక్షం:నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని లింబా (బి) గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామంలో ఎంతో కాలంగా అందరి ఆదరాభిమానాలు పొందుతూ, సజీవ దైవ స్వరూపంగా పూజలందుకుంటున్న పవిత్ర ఎద్దు 'బసవన్న' గురువారం నాడు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. గ్రామస్తుల గుండెల్లో కొలువైన బసవన్న అకాల మరణంతో లింబా బి గ్రామం మూగబోయింది.

అధికారుల నిర్లక్ష్యమే కారణం: గ్రామస్తుల ధ్వజం

గ్రామంలోని విద్యుత్ తీగలు సరిగ్గా లేకపోవడం, విద్యుత్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. నిత్యం ప్రజలు, పశువులు తిరిగే ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఒక లక్ష నష్టం.. పరిహారం కోసం డిమాండ్ చేశారు.గ్రామానికి ఎంతో ఆసరాగా ఉంటూ, దాదాపు లక్ష రూపాయల విలువ చేసే బసవన్న మరణించడంతో గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతోంది. ఈ నష్టాన్ని విద్యుత్ శాఖే భరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామానికి ప్రభుత్వం మరియు విద్యుత్ శాఖ తక్షణమే స్పందించి పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని





లింబా (బి) గ్రామ ప్రజలు గట్టిగా కోరుతున్నారు. పశు వైద్యాధికారి మాట్లాడుతూ పశు వైద్యాధికారి సంఘటనా స్థలానికి చేరుకుని పశువుకు పంచనామా/పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎద్దు కేవలం విద్యుత్ షాక్‌కు గురవడం వల్లే మరణించిందని అధికారికంగా నిర్ధారించారు.

భక్తిశ్రద్ధలతో అంతిమయాత్ర

బసవన్న మరణవార్త తెలియగానే గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పవిత్రమైన బసవన్నకు భక్తిశ్రద్ధలతో ఘన నివాళులర్పించారు. హిందూ సాంప్రదాయ పద్ధతిలో బసవన్న పార్థివదేహాన్ని ప్రత్యేకంగా అలంకరించి,అంతిమయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా ఏకమై భజనలు, కీర్తనలు చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో బసవన్నను సాగనంపారు. గంగా జలాలు, మంగళ హారతులతో అంత్యక్రియల క్రతువును అత్యంత వైభవంగా, గంగా అంత్యక్రియల పద్ధతిలో నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. పశువునైనా తమ కుటుంబ సభ్యుడిలా భావించి గ్రామస్తులంతా కన్నీటి వీడ్కోలు పలికిన తీరు స్థానికులను కదిలించింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వీడిసి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



అక్టోబర్ 26న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

నిర్మల్,మన ప్రజాపక్షం:

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్స్ యూనియన్,సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుజాత మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18,000 చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మెరుగైన పని పరిస్థితులు కల్పించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆశా వర్కర్లు నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ, వారికి తగిన వేతనం, ఉద్యోగ భద్రత లేకపోవడం బాధాకరమన్నారు. ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అక్టోబర్ 26 చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10 గంటలకు నిర్వహించే "చలో హైదరాబాద్" కార్యక్రమానికి ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని, కనీస వేతనం అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ చంద్రకళ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకళ, ఇంద్రమాల,సహాయ కార్యదర్శి రామలక్ష్మి, అనసూర్య,సరిత, సుగ్న తదితరులు పాల్గొన్నారు.



జనగామలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

జనగామ, మన ప్రజాపక్షం:

జనగాం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ దేశానికి అందించిన సేవలను, సత్యం, అహింస, స్వచ్ఛత వంటి ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.అలాగే స్వచ్ఛతే సేవ అనే స్ఫూర్తితో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించడం ద్వారా స్వచ్ఛ జనగాం నిర్మాణానికి ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొని మహాత్మా గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు.



మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా కామ్రేడ్ నల్లా నర్సింహులు శత జయంతి వేడుకలు

జనగామ, మన ప్రజాపక్షం:

జనగామ పట్టణంలో మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తెలంగాణ టైగర్, అమరజీవి కామ్రేడ్ నల్లా నర్సింహులు 100వ (శత) జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.జనగామలోని బతుకమ్మ కుంట రోడ్డులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కడకంచి బాలమణి శ్రీనివాస్ హాజరై, కామ్రేడ్ నల్లా నర్సింహులు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఒక సాధారణ చేనేత కుటుంబంలో జన్మించి, భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు నల్లా నర్సింహులు. నిజాం, రజాకార్ల, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి, 'దున్నేవాడిదే భూమి' అనే నినాదాన్ని నిజం చేసిన వీరుడు. జైలు జీవితం, అజ్ఞాతవాసం, ఉరిశిక్షకు సిద్ధం చేసినా వెరవని ధీరుడు. ఆయన ఆశయాలను కొనసాగించడమే మనందరి బాధ్యత. ఇంత గొప్ప చరిత్రను నేటి తరానికి తెలియజేస్తూ శత జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్న మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావుకి, సభ్యులకు నా అభినందనలు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు, జయంతి ఉత్సవ కమిటి చైర్మన్ దోర్నాల వెంకటేశ్వర్లు, నల్లా నర్సింహులు కుటుంబ సభ్యులు నల్లా అరుణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, కౌన్సిలర్లు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మృత్యుపాశంగా మారిన అర్లి బ్రిడ్జి

ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రయాణికులు విలవిల





లోకేశ్వరం,మన ప్రజాపక్షం:నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం పరిధిలోని అర్లికే (అర్లి) గ్రామ వంతెన (బ్రిడ్జి) ప్రస్తుతం అత్యంత ప్రమాదకర స్థితికి చేరుకుంది. క్షణక్షణం భయం భయంగా సాగుతున్న ప్రయాణాలతో స్థానిక ప్రజలు, వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగిస్తున్నారు. ఏ క్షణంలో ఏ ముప్పు ముంచుకొస్తుందో తెలియక నిత్యం వందలాది మంది ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత కొంతకాలంగా సరైన రక్షణ చర్యలు, మరమ్మతులు లేకపోవడంతో ఈ వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరింది. వంతెన పిల్లర్లు దెబ్బతినడం, సిమెంట్ పెచ్చులు ఊడిపోయి లోపలి ఇనుప ఊచలు బయటపడటంతో బ్రిడ్జి పట్టు కోల్పోతోంది. భారీ వాహనాలు వెళ్లే సమయంలో వంతెన ఊగుతున్నట్లుగా అనిపిస్తోందని వాహనదారులు వాపోతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ దారి గుండా వెళ్లాలంటేనే భయంతో వణికిపోతున్నారు.ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా నత్తనడకన పనులు జరుగుతున్నాయని ప్రజల నుంచి వచ్చిన తీవ్ర నిరసనలు, ప్రజా ప్రతినిధుల ఒత్తిడి మేరకు గతంలోనే ప్రభుత్వం హామ్ పథకం కింద అర్లి వంతెనతో పాటు కిష్టపూర్ మీదుగా లోకేశ్వరం వరకు రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిధుల మంజూరు ప్రకటనలు వచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో పనులు పూర్తిస్థాయిలో వేగవంతం కాకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు కేవలం తాత్కాలిక నివారణ చర్యలతో కాలయాపన చేస్తున్నారని, శాశ్వత వంతెన నిర్మాణం పూర్తయ్యే వరకు ఈ ముప్పు తప్పదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చిన్నారులు, రోగుల అవస్థలు వర్ణనాతీతం.ఈ వంతెనపై నుంచే ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, అత్యవసర వైద్యం కోసం భైంసా లేదా నిర్మల్ వెళ్లే గర్భిణులు, రోగులు ప్రయాణించాల్సి వస్తోంది. వర్షాకాలం వస్తే ఈ బ్రిడ్జి పరిస్థితి మరీ ఘోరంగా మారుతోంది. "పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాతే అధికారులు కళ్ళు తెరుస్తారా?" అని అర్లి గ్రామస్తులు నేరుగా ప్రశ్నిస్తున్నారు.యుద్ధప్రాతిపదికన కొత్త బ్రిడ్జి నిర్మాణం ప్రకటించిన నిధులను తక్షణమే విడుదల చేసి కొత్త వంతెన నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలి.ప్రమాద తీవ్రత దృష్ట్యా వంతెనపై భారీ లోడుతో వెళ్లే వాహనాలను తాత్కాలికంగా నిలిపివేయాలి లేదా డైవర్షన్ ఏర్పాటు చేయాలి. హెచ్చరిక బోర్డులు రాత్రి వేళల్లో ప్రమాదాలు జరగకుండా వంతెన ఇరువైపులా లైటింగ్, రేడియం హెచ్చరిక బోర్డులను అమర్చాలి.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆర్అండ్బీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి అర్లికే వంతెన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఈ ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు

ఎవరు పుట్టుకతో నేరస్తులు కారు

చెడు అలవాట్లు,తప్పుడు నిర్ణయాలతో జైలు జీవితం గడపాల్సి వస్తుంది

జిల్లా అదనపు న్యాయమూర్తి డాక్టర్ శివరాం ప్రసాద్

సూర్యాపేట,మన ప్రజాపక్షం:


సూర్యాపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, సంస్థ చైర్‌పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీ శారద ఆదేశాల మేరకు, ఈరోజు ఉదయం సూర్యాపేట సబ్ జైలులో గాంధీ జయంతి మరియు ఖైదీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గౌరవ మొదటి అడిషనల్ జిల్లా జడ్జి డా. పి.శివరామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. పి.శివరామ్ ప్రసాద్ ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరూ పుట్టుకతో నేరస్తులు కారని, చెడు అలవాట్లు మరియు తప్పుడు నిర్ణయాల కారణంగా కొందరు జైలు జీవితాన్ని గడపాల్సి వస్తుందని తెలిపారు. జైలు జీవితాన్ని తమ జీవితంలో మార్పునకు ఒక అవకాశంగా భావించి, తమ ప్రవర్తనను, అలవాట్లను మార్చుకొని ఉన్నతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మనం చేసే పనులను ఎవరూ చూడటం లేదని భావించి తప్పులు చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. గొంగళి పురుగు సీతాకోకచిలుకగా మారినట్లే, ఖైదీలు కూడా తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని హితవు పలికారు.అనంతరం ఖైదీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి వినోదం మరియు మానసిక ఉల్లాసం కోసం ప్రత్యేకంగా చెస్ బోర్డులు, క్యారం బోర్డులను అందజేశారు. అదేవిధంగా సబ్‌జైలులో నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు షీల్డులను ప్రదానం చేశారు. అర్హులైన ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే. భవ్య



మాట్లాడుతూ ఖైదీలు తమ హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని, తమ జీవితాల్లో సానుకూల మార్పులు చేసుకొని ఉన్నతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట సబ్‌జైలు సూపరింటెండెంట్ బి. సుధాకర్ రెడ్డి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తల్లమల్ల హసేన్ డిఎల్ఎస్ఎ నామినేటెడ్ సభ్యులు గుంటూరు మధు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బట్టిపల్లి ప్రవీణ్ కుమార్, కే.ప్రియదర్శిని, తదితరులు పాల్గొన్నారు. ఆన్

'కళ్యాణ లక్ష్మి' పథకానికి 12 ఏళ్లు.. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం :నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,కళ్యాణ లక్ష్మి పథకం రూపకర్త కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన మహిళలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కొండంత బాసటగా నిలిచిన 'కళ్యాణ లక్ష్మి' పథకానికి నేటితో 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పథకం రూపకర్త కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి ఆడబిడ్డ పెళ్లికి మేనమామలా అండగా నిలిచిన అపూర్వ పథకం కళ్యాణ లక్ష్మి.కళ్యాణ లక్ష్మితోనే మా బిడ్డల పెళ్లి జరిగింది. ఆడబిడ్డల పెళ్లిళ్లకు మేనమామలా అండగా నిలిచారు కేసీఆర్ అని మహిళలు తెలిపారు.కేసీఆర్ ఎవరు అడగకుండానే, ఎవరూ దరఖాస్తు పెట్టకుండానే పేద ప్రజల గురించి ఆలోచించి, ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి, దాదాపు 12 లక్షల పెళ్లిళ్లకు సహాయం చేసిన గొప్ప మనసున్న వ్యక్తి కేసీఆర్ అని వారు కొనియాడారు.దేశంలోనే ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం ఇలాంటి పథకం తీసుకొచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్.ప్రతి ఆడబిడ్డ పెళ్లికి మేనమామలా అండగా నిలిచిన కేసీఆర్ గారికి జీవితాంతం కృతజ్ఞులుగా ఉంటామని మహిళలు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసింది. రేవంత్ రెడ్డి తులం బంగారం పేరుతో ఆడబిడ్డలను మోసం చేశారు. తులం బంగారం మాట దేవుడెరుగు.. ఉన్న కళ్యాణ లక్ష్మి కూడా ఇవ్వడం లేదు.కేసీఆర్ ఉన్నప్పుడు పెళ్లయిన నెలకే కళ్యాణ లక్ష్మి వచ్చేది. నేడు రేవంత్ పాలనలో పెళ్లయి పిల్లలు పుట్టినా కళ్యాణ లక్ష్మి చెక్ రావడం లేదు. మళ్లీ కేసీఆర్ వస్తేనే మా ఆడపిల్లల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి అందుంతుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 12 లక్షల మంది ఆడబిడ్డల పెళ్లిళ్లకు సహాయం చేసిన కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ మహిళలు



పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కౌన్సిలర్స్ కవిత,జయలక్ష్మి,మాజీ మున్సిపల్ చైర్మన్ కల్పన,మహిళా సర్పంచులు,శ్రీలత,పుష్పలత,ఉషారాణి,శ్రీదేవి,మాజీ కౌన్సిలర్ విజయమ్మ,పలువులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలి

గాంధీ విగ్రహం ముందు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో డిమాండ్స్ డే
ఆర్డీవో ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం



నిర్మల్,మన ప్రజాపక్షం:
దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలని ఐజేయూ పిలుపుమేరకు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు కొండూరి రవిందర్ , ప్రధాన కార్యదర్శి భూమయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆర్అండ్బీ గెస్ట్ హౌస్ నుండి గాంధీ పార్క్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీ పార్క్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. మహాత్ముని విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. డిమాండ్స్ డే నిరసన చేపట్టి, ఆర్డీవో దేవిదాస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా 'పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినం'గా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు.సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, ఆధునిక యుగానికి అనువైన విధాన సిఫార్సులను రూపొందించడానికి ఒక కొత్త మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయడం అత్యవసరమన్నారు.పాత్రికేయులు మీడియా సంస్థల భద్రత కోసం ఒక ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలన్నారు.పత్రికా రంగం భారత ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా పనిచేస్తుంది. స్వతంత్ర, సురక్షితమైన మీడియా వాతావరణం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి పునాది. శారీరక దాడులు, ఏకపక్ష నిర్బంధాలు, ఆన్‌లైన్ వేధింపులు, సంస్థాగత బెదిరింపులను ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. మీడియా సిబ్బంది తమ విధులను నిర్భయంగా నిర్వర్తించేలా చూడటానికి, కేంద్ర ప్రభుత్వం పాత్రికేయులను, మీడియా సిబ్బందిని, వార్తా సంస్థలను హింస, అనుచిత అణచివేత నుండి కాపాడే ఒక పటిష్టమైన, స్వతంత్ర జాతీయ చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 1955, 1958 చట్టాల కింద మొదటగా హామీ ఇవ్వబడిన ప్రత్యేక రక్షణలను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. మీడియా ఉద్యోగుల కోసం రెండు దశాబ్దాల క్రితం, 2007లో ఏర్పాటు చేయబడింది. జీవన వ్యయాలు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగినప్పటికీ, ప్రభుత్వ, కార్పొరేట్ రంగాలలో జీతాలు ఎప్పటికప్పుడు సవరించబడుతున్నప్పటికీ, మీడియా కార్మికులకు చట్టబద్ధమైన వేతన నవీకరణలు అందలేదు. ముద్రణ, ప్రసార మరియు డిజిటల్ మీడియా సిబ్బందిని కలుపుకొని, న్యాయమైన, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా సర్దుబాటు చేయబడిన పరిహార నిర్మాణాలను సిఫార్సు చేయడానికి ఒక కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ళు, ఇళ్లస్థలాల సమస్య పరిష్కరించడంతోపాటు ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని, జర్నలిస్టులపై నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తగిన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కు మద్దతుగా సీపీఐఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య, నిర్మల్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి కిరణ్, బిసి ఎస్సి ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు వై. సాయన్న, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామగిరి రవీందర్, ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ హైదర్ మద్దతుగా నిరసనలో పాల్గొని వారి గళం విప్పారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ గాండ్ల రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోమ ప్రమోద్ రెడ్డి, జిల్లా కోశాధికారి ప్రశాంత్, ఉపాధ్యక్షులు మనోజ్, వేణు, అశోక్, రవీందర్, సంయుక్త కార్యదర్శి హనుమాండ్లు, జిల్లా కమిటీ సభ్యులు మధు, రవి కుమార్, రాజేశం, లింగేష్, షిండే మహేష్, గౌతమ్, ఖానాపూర్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు సట్ల శంకర్, కైసర్, శాంకేత్, పర్వేజ్, సాజిద్, రాకేష్, ఉస్మాన్ ,శ్రీనివాస్ తదితరులున్నారు

ఎమ్మెల్యేకు ఎడ్లబండిపై బొండ్రేడ్ గ్రామం నీరాజనం

బొండ్రేడ్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం
పలు హామీలిచ్చిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్





తానూర్,మన ప్రజాపక్షం:
రైతు బిడ్డగా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తమ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కి తానూర్ మండలంలోని బొండ్రేడ్ గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు.ఎడ్లబండిపై ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ని గ్రామంలోకి తీసుకొచ్చి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.మహిళా సమైక్య సంఘ భవనం నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభించారు.అలాగే రూ.21 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు,మురుగు కాలువల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు బొండ్రేడ్ నుంచి బోసి వరకు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.ఎన్హెచ్-61 నుంచి హమ్రూసర్ గుట్ట వరకు రహదారి నిర్మాణాన్ని హ్యామ్ లో మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తానూర్ మండల రైతులకు ఎంతో కీలకమైన వ్యవసాయ రంగంలోని 28వ ప్యాకేజీ అంశాన్ని అసెంబ్లీలో పలుమార్లు ప్రస్తావిస్తానని స్పష్టం చేశారు. 28వ ప్యాకేజీ అమలైతే మండలంలోని రైతులకు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగుతుందని అన్నారు. విద్య, వైద్యం ఇరిగేషన్ మౌలిక వసతులే లక్ష్యమని ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ముధోల్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని విమర్శించారు. ఇకపై నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత
: అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్

జర్నలిస్టులకు బస్ పాసులు, ఫీజు రాయితీలే కాదు గౌరవ వేతనం, ఇంటి రుణాలు కూడా కల్పించాలి
ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్



నిర్మల్,మన ప్రజాపక్షం:
ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ, ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక విధానాలు తీసుకురావాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తోంది. జర్నలిస్టులకు బస్ పాసులు, పిల్లల చదువులకు 50 శాతం ఫీజు రాయితీలు వంటి సాధారణ సౌకర్యాలకే పరిమితం కాకుండా, వారి జీవితాలకు భరోసా ఇచ్చే కొత్త పథకాలను అమలు చేయాలని కోరుతోంది.జర్నలిస్టులు తమ జీవితాలను ప్రజాసేవకే అంకితం చేస్తూ, ఎండనకా వాననకా ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని, అలాంటి వారికి వృత్తిపరమైన గుర్తింపుతో పాటు ఆర్థిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆమ్ ఆద్మీ పార్టీ పేర్కొంటోంది.ఈ నేపథ్యంలో పార్టీ తరఫున పలు కీలక డిమాండ్లను ముందుకు తెస్తోంది.

ప్రధాన డిమాండ్లు

జర్నలిస్టులకు వయస్సు, సేవా కాలాన్ని బట్టి నెలవారీ పెన్షన్ రూపంలో గౌరవ వేతనం అందించాలి.జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో కనీసం 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలి.సొంత స్థలం ఉన్న జర్నలిస్టులకు ఇంటి నిర్మాణం కోసం తక్కువ వడ్డీతో ప్రభుత్వ రుణాలు అందించాలి.గృహ రుణాలపై వడ్డీ రాయితీ కల్పించి సొంతింటి కలను నిజం చేయాలి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అన్ని అర్హత ఆధారిత సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలి.జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత లేదా నగదు రహిత వైద్య సేవలు అందించాలి.విధి నిర్వహణలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం, అర్హులైన కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలి.చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా, ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు కూడా గుర్తింపు, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి.ప్రజా సమస్యలపై పరిశోధనాత్మక కథనాలు, వినూత్న ఆలోచనలతో సమాజంలో మార్పు తీసుకొచ్చే జర్నలిస్టులకు ప్రత్యేక పురస్కారాలు, ప్రోత్సాహకాలు అందించాలి.జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, సమయానికి జీతాలు అందేలా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు జరిగినప్పుడు వెంటనే స్పందించే ప్రత్యేక రక్షణ వ్యవస్థను తీసుకురావాలి. జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి.ప్రభుత్వాలు జర్నలిస్టులను కేవలం వార్తలు రాసే వ్యక్తులుగా కాకుండా, ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించే బాధ్యతాయుతమైన వృత్తి నిపుణులుగా గుర్తించాలని ఆమ్ ఆద్మీ పార్టీ కోరుతోంది. జర్నలిస్టుల సంక్షేమం అనేది కేవలం కొన్ని రాయితీలకు పరిమితం కాకుండా, వారి కుటుంబాలకు భరోసా ఇచ్చే సమగ్ర విధానంగా మారాలని, ఈ డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి దశలవారీగా అమలు చేయాలని పార్టీ విజ్ఞప్తి చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఆప్ జిల్లా జనరల్ సెక్రటరీ సీ.హెచ్. వినోద్ కుమార్, ట్రెజరర్ అబ్దుల్ సాధిక్, నియోజకవర్గ ఇంచార్జి మెరుగు రాజన్న, స్పోక్స్‌పర్సన్ వసంత్ రావు

గాంధీజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

ఆయన ఆశయాలను ఆచరించడమే ఆయనకు నిజమైన నివాళి
సత్యం, అహింస, శాంతి మార్గాల్లో సమాజం ముందుకు సాగాలి
జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి



జనగామ, మన ప్రజాపక్షం:
జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గాంధీజీ సేవలను, దేశ స్వాతంత్ర్య సాధన కోసం ఆయన చేసిన పోరాటాన్ని, త్యాగాలను స్మరించుకున్నారు. దేశానికి గాంధీజీ అందించిన సేవలు, ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ప్రపంచానికి సత్యం, అహింస, శాంతి, సహనం, సౌభ్రా తృత్వం వంటి గొప్ప విలువలను అందించారు.అహింసా మార్గంలో ప్రజలను ఏకం చేసి స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపిన గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమన్నార.గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మా ణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలి. ప్రజల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, దేశభక్తి మరింత పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటికీ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి సందర్భంగా స్మరించుకోవడం కాకుండా, వాటిని నిత్య జీవితంలో ఆచరించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.



జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ఐజేయు పిలుపు మేరకు టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి

జనగామ, మన ప్రజాపక్షం:
జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి హక్కులు, భద్రత, సామాజిక, ఆర్థిక సంక్షేమానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) పిలుపు మేరకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు.జనగామ గాంధీ చౌరస్తా నుంచి జర్నలిస్టులు ర్యాలీగా బయలుదేరి మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ గాంధీ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల వృత్తిపరమైన భద్రత, ఉద్యోగ భద్రత, సామాజిక మరియు ఆర్థిక సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టుల ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు చేపట్టాలని, జర్నలిస్టుల హక్కులకు చట్టపరమైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యతతో పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జనగామ జిల్లా అధ్యక్షులు ఇర్రి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురిగల బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పార్నంది వెంకటస్వామి, జిల్లా కోశాధికారి ఓరుగంటి సంతోష్ , శ్రీబాష్యం శేషాద్రి, కొత్తపల్లి కిరణ్, కన్న పర్శరాములు, కెమిడి ఉపేందర్, గణేష్, జంపాల శ్రీనివాస్, శశిధర్, రాణాప్రతాప్, తిప్పారపు ఉపేందర్, రహమాన్, మండల మోహన్, ఆకుల మహేష్, నాసగోని శ్రీనివాస్, లావు జైపాల్ రెడ్డి, యండి ఎజాజ్, బట్టమేకల రాజు, మణి, పాలబిందెల రవీందర్, అశీష్, బాలు, అంకుశ్, శ్రీను, జితేందర్, సోమేష్, చింతకింది కిష్టమూర్తి, శివరాం, పర్శరామ్, బాస్కర్, సాగర్, మదు, నవీన్, వేణుగోపాల్, మోహన్, కిరణ్, శ్రీను, ఓంకార్, బాస్కర్, ఎల్లయ్య, నరేష్,గోవర్ధన, బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఘన నివాళులు

జనగామ, మన ప్రజాపక్షం:
గాంధీ జయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ముందుగా స్థానిక మహాత్మా గాంధీ ఘాట్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ, వైటిడిఏ మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి, కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, జనగామ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటాన్ని, దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు.అనంతరం డీసీసీ కార్యాలయంలో మహాత్మా గాంధీ మరియు భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశానికి వారు అందించిన సేవలను, వారి ఆదర్శాలను స్మరించుకుంటూ, వారు చూపిన సత్యం, అహింస, క్రమశిక్షణ, దేశభక్తి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ ఎర్రమల సుధాకర్, డీసీసీ ఉపాధ్యక్షులు కొత్త కరుణాకర్ రెడ్డి, నూకల బాల్ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, డీసీసీ ప్రధాన కార్యదర్శులు జిల్లల సిద్ధారెడ్డి, ఎం.డి. అన్వర్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల మల్లేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మాజిద్ అప్సర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శిగా శంకర్ మాదిగ

నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్



నాగర్ కర్నూల్, మన ప్రజాపక్షం:
నాగర్ కర్నూల్ జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శిగా అచ్చంపేట పట్టణానికి చెందిన యువ నాయకుడు శంకర్ మాదిగను నియమించారు. ఈ సందర్భంగా శంకర్ మాదిగ మాట్లాడుతూ జిల్లాలో బిజెపి పార్టీని అన్ని విధాలుగా బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని, జిల్లా నాయకత్వం,రాష్ట్ర నాయకత్వం ఏ పనిని అప్పజెప్పిన తూ.చా తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల వారిని, అన్ని జాతుల వారిని, యువకులను, పెద్దలను, నాయకులను, కార్యకర్తలను కలుపుకొని పోతూ పార్టీ వ్యాప్తికై శాయశక్తుల కష్టపడతానన్నారు. అదేవిధంగా నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు నరేందర్ రావు మరియు ప్రతి ఒక్కరికి పేరుపేరునా శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు.



పొగ తాగకపోయినా మృత్యుఘోష.. భారత్‌లో పాసివ్ స్మోకింగ్ విలయం

సిగరెట్ తాగే వ్యక్తి వదిలిన పొగ గాలిలో కలిసిపోతుందని భావిస్తే పొరపాటే. అది పక్కనున్న వారి ఊపిరితిత్తుల్లోకి చేరి, వారి ప్రాణాలను నిశ్శబ్దంగా హరిస్తోంది. పొగ తాగే అలవాటు లేకపోయినా, ఇతరులు వదిలిన పొగను పీల్చడం (సెకండ్ హ్యాండ్ స్మోకింగ్ లేదా పాసివ్ స్మోకింగ్) వల్ల కలిగే నష్టం ఊహించిన దానికంటే చాలా తీవ్రంగా ఉందని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ప్రతిష్ఠాత్మక 'ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్' జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, కేవలం 2023 సంవత్సరంలోనే భారత్‌లో సుమారు 3.25 లక్షల మంది ఈ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. 1990లో ఈ సంఖ్య 2.17 లక్షలుగా ఉండగా, మూడు దశాబ్దాల్లో మరణాలు దాదాపు 50 శాతం పెరగడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని 'టొబాకో ఫ్రీ ఇండియా' సంస్థ అక్టోబర్ 2న నిర్వహించిన వెబినార్‌లో ఈ ఆందోళనకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ చర్చలో పాల్గొన్న నీతి ఆయోగ్ మాజీ సభ్యుడు డాక్టర్ వీకే పాల్ మాట్లాడుతూ, భారత్‌లో పాసివ్ స్మోకింగ్ ప్రభావంపై కీలక వివరాలు పంచుకున్నారు. 1990లో దేశ జనాభాలో 43 శాతం మంది సెకండ్ హ్యాండ్ స్మోక్‌కు గురైతే, 2023 నాటికి అది 31కి తగ్గిందని తెలిపారు. అయితే, శాతంపరంగా తగ్గుదల కనిపించినా, దేశ జనాభా భారీగా పెరగడంతో బాధితుల సంఖ్య 37.5 కోట్ల నుంచి 44.4 కోట్లకు పెరిగిపోవడం అత్యంత ఆందోళన కలిగించే విషయం. ప్రపంచవ్యాప్తంగా సెకండ్ హ్యాండ్ స్మోక్ వల్ల ఏటా 17 లక్షల మంది చనిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నిశ్శబ్ద మహమ్మారి కారణంగా పురుషులు, మహిళలు ఇద్దరూ తీవ్రంగా నష్టపోతున్నారు. 1990లో 1,13,400 మంది మహిళలు పాసివ్ స్మోకింగ్‌తో మరణించగా, 2023 నాటికి ఆ సంఖ్య 1,56,900కు చేరింది. అదే సమయంలో పురుషుల మరణాలు 1,04,300 నుంచి 1,68,700కు పెరిగాయి. ఈ మరణాల వల్ల దేశం ఏకంగా 9.28 మిలియన్ల 'డిసెబిలిటీ-అడ్జస్టెడ్ లైఫ్ ఇయర్స్'ను, అంటే ప్రజలు ఆరోగ్యంగా గడపాల్సిన జీవితకాలాన్ని కోల్పోయింది. ప్రపంచంలో చైనా (49.2 కోట్లు) తర్వాత అత్యధికంగా 44.4 కోట్ల మంది బాధితులతో భారత్ రెండో స్థానంలో నిలవడం సమస్య తీవ్రతను స్పష్టం చేస్తోంది.భారత్‌లో బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడాన్ని నిషేధిస్తూ చట్టం వచ్చి 18 ఏళ్లు పూర్తయినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు తీరు ప్రశ్నార్థకంగానే ఉంది. ముఖ్యంగా ఇళ్లు, కార్యాలయాలు, ప్రజా రవాణా వ్యవస్థల్లో ఈ నిబంధనలు సరిగా అమలు కాకపోవడంతో మహిళలు, చిన్నారులు తీవ్రమైన అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. ఈ ప్రమాదాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం 100 శాతం పొగ రహిత ప్రజారోగ్య ప్రదేశాలను కఠినంగా అమలు చేయాలని, ఇళ్లలో కూడా పొగ తాగకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తపడాలని నిపుణులు సూచిస్తున్నారు.



వృద్ధుల హక్కులకు పెద్దపీట.. ఢిల్లీ హైకోర్టు చారిత్రాత్మక తీర్పు

వృద్ధ

తల్లిదండ్రులను సరిగా చూసుకోకపోయినా, వారిని అవమానించినా తమ సొంత ఇంటి నుంచి పిల్లలను, చట్టపరమైన వారసులను ఖాళీ చేయించే పూర్తి అధికారం వారికి ఉందని ఢిల్లీ హైకోర్టు చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం-2007 ప్రకారం ఈ అధికారం చెల్లుబాటు అవుతుందని స్పష్టం చేసింది. అయితే, ఈ అధికారాన్ని వినియోగించుకోవాలంటే బాధితులు జిల్లా కలెక్టర్ లేదా డివిజనల్ కమిషనర్‌ను ఆశ్రయించాలని సూచించింది.ఓ కుటుంబ వివాదానికి సంబంధించిన కేసు విచారణలో భాగంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కారియా ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. పూనం అనే మహిళ తన అత్తింటి వారిపై గృహ హింస చట్టం కింద కేసు పెట్టి, అత్తగారి ఇంట్లో నివాసం ఉండేందుకు హక్కు కల్పించాలని కోరారు. మరోవైపు, తనను సరిగా చూసుకోవడం లేదని ఆరోపిస్తూ కోడలు పూనంను ఇంటి నుంచి పంపించాలని ఆమె అత్త సీనియర్ సిటిజన్ చట్టం కింద డివిజనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఇల్లు ఖాళీ చేయాలన్న కమిషనర్ ఆదేశాలను సవాలు చేస్తూ పూనం హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసును విచారించిన హైకోర్టు, ఢిల్లీ ప్రభుత్వం 2009లో రూపొందించిన నిబంధనలు చట్టబద్ధమైనవేనని తేల్చిచెప్పింది. ఈ నిబంధనల ప్రకారం వృద్ధులు తమ ఆస్తి నుంచి కుమారుడు, కుమార్తె లేదా ఇతర వారసులను (కోడలు సహా) ఖాళీ చేయించవచ్చని పేర్కొంది. పిటిషనర్ పూనం ఉద్యోగం చేస్తూ మంచి ఆదాయం సంపాదిస్తున్నారని, ఆమెకు వేరే ఇల్లు కూడా ఉందని కోర్టు గుర్తించింది."భాగస్వామ్య గృహంలో నివసించే హక్కు అపరిమితం కాదు. వృద్ధురాలు తన జీవిత చరమాంకంలో ప్రశాంతంగా జీవించే హక్కుకు భంగం కలిగించకూడదు" అని కోర్టు వ్యాఖ్యానించింది. గృహ హింస చట్టం కింద హక్కులను, సీనియర్ సిటిజన్ చట్టం కింద వృద్ధుల హక్కులను సమన్వయంతో చూడాలని సుప్రీంకోర్టు తీర్పులను ఉటంకించింది.

గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను కార్యాచరణలో ఆచరించాలి

ప్రజలకు సత్వర, పారదర్శక సేవలు అందించడమే మహనీయులకు నిజమైన నివాళి

ప్రతి నిర్ణయంలో అట్టడుగు వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలి

సత్యం, అహింస, నైతికత ప్రభుత్వ ఉద్యోగుల పనితీరులో భాగం కావాలి

సమయపాలనతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

ఘనంగా గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, మన ప్రజాపక్షం:

గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను కార్యాచరణలో ఆచరించాలి అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో 157వ గాంధీ జయంతి, 122వ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జాతిపిత మహాత్మా గాంధీ, అలాగే భారతదేశ రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.అదే విధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్హాలోం, జిల్లా అధికారులు, ఆయా శాఖల సిబ్బంది అందరూ పాల్గొని, జాతిపిత మహాత్మా గాంధీ, అలాగే భారతదేశ రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి, అంతర్జాతీయ అహింసా దినోత్సవం, స్వచ్ఛ భారత్ దివస్ అని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ ప్రజా సమస్యల పరిష్కారంలో నిష్పక్షపాత విచారణ, అంతరాత్మకు అనుగుణంగా నిర్ణయం, సత్యం, అహింస వంటి విలువలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. చంపారన్ ఉద్యమం సందర్భంగా గాంధీజీ రైతుల సమస్యలను తెలుసుకునేందుకు స్వయంగా విచారణ చేపట్టి, వాస్తవాలను నిష్పక్షపాతంగా తెలుసుకునే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ అధికారులు కూడా ఏదైనా అంశంపై విచారణ చేపట్టినప్పుడు వాస్తవాలను ఉన్నది ఉన్నట్లుగా నమోదు చేయాలని సూచించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలను అనవసరంగా తిప్పడం కూడా ఒక రకమైన హింసే అని కలెక్టర్ అన్నారు. కార్యాలయ నిబంధనల ప్రకారం ఫైళ్లను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, ముఖ్యంగా దివ్యాంగులు, వితంతువులు, పేదలు వంటి వారు కార్యాలయాలకు వచ్చినప్పుడు వారి సమస్యలను సానుభూతితో, సత్వరమే పరిష్కరించాలని



సూచించారు. ప్రజల పనులను అనవసరంగా ఆలస్యం చేయకుండా, వారికి అందుబాటులో ఉండే విధంగా కార్యాలయాల్లో సేవలు అందించాలన్నారు.గాంధీజీ చెప్పిన 'తాలిస్మాన్' స్ఫూర్తితో అధికారులు ప్రతి నిర్ణయం తీసుకునే ముందు సమాజంలోని అత్యంత పేదలపై ఆ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందో ఆలోచించాలని కలెక్టర్ సూచించారు.

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ప్రజా నమ్మకానికి ప్రతీక

ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం ప్రతి సంబంధిత అధికారి బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు, అక్రమాలు ఉంటే వాటిని గుర్తించి, తొలగించడం, రెవెన్యూ రికార్డులను సక్రమంగా నిర్వహించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రభుత్వ ఆస్తులను రక్షించడం ద్వారా భవిష్యత్తులో పేదలకు భూమి, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి ప్రజా అవసరాలకు ఉపయోగపడే అవకాశాలను కాపాడినట్లవుతుందని అన్నారు.

ప్రజా సేవల్లో సమయపాలన, బాధ్యత అవసరం

ప్రతి శాఖాధికారి తన పరిధిలోని సిబ్బంది సమయానికి విధులకు హాజరవుతూ, వారికి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేలా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.

నైతిక విలువలు పాటించాలి

ప్రస్తుత కాలంలో కృత్రిమ మేధ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో దానిని బాధ్యతాయుతంగా, నైతిక విలువలకు అనుగుణంగా ఉపయోగించాలని కలెక్టర్ అన్నారు. సాంకేతికత మన పనిని సులభతరం చేయాలి కానీ, మానవ నిర్ణయ సామర్థ్యాన్ని పూర్తిగా భర్తీ చేసే స్థాయికి వెళ్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి

గాంధీజీ ఆలోచనల్లో అట్టడుగు స్థాయి నుంచి పాలన, స్వయం పాలనకు ప్రత్యేక స్థానం ఉందని కలెక్టర్ తెలిపారు. 73వ,74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు ప్రాధాన్యత పెరిగిందని, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.స్థానిక సంస్థల్లో ప్రజా నిధులను సరైన విధంగా వినియోగించి, ప్రజలకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించాలని, రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని, నిధుల దుర్వినియోగానికి తావులేకుండా చూడాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

గాంధీజీ పరిశుభ్రతకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని కలెక్టర్ గుర్తు చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తడబ్బాలను వినియోగించాలని సూచించారు.పరిశుభ్రమైన కార్యాలయ వాతావరణం ఉద్యోగులకే కాకుండా ప్రజలకు కూడా సానుకూల వాతావరణాన్ని కల్పిస్తుందని తెలిపారు.

లాల్ బహదూర్ శాస్త్రి నైతిక విలువలు ఆదర్శం

లాల్ బహదూర్ శాస్త్రి అత్యున్నత నైతిక విలువలకు ప్రతీకగా నిలిచారని కలెక్టర్ అన్నారు. రైల్వే ప్రమాదం జరిగినప్పుడు రైల్వే మంత్రిగా నైతిక బాధ్యత వహిస్తూ, రాజీనామా చేసిన ఆయన ఆదర్శాన్ని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి వంటి మహనీయుల నైతిక విలువలను వ్యక్తిగత జీవితంతో పాటు ప్రభుత్వ పాలన, కార్యాలయ పనితీరులోనూ అమలు చేయాలన్నారు. పేదవారి సమస్యను పరిష్కరించడం, వారికి సకాలంలో ప్రభుత్వ సేవలు అందించడం ద్వారా ఈ మహనీయులకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని వెల్లడించారు.తదనంతరం 12వ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభ కనబరిచి, మొత్తం 2 స్వర్ణ పతకాలు, 4 రజత పతకాలు సాధించారు.అండర్-20 విభాగంలో జి. సునిత్ కుమార్ షాట్‌పుట్‌లో 14.97 మీటర్ల దూరంతో స్వర్ణ పతకం, హామర్ త్రోలో 48.88 మీటర్ల దూరంతో రజత పతకం సాధించారు. సునిత్ కుమార్ గతంలో పాండిచ్చేరిలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో షాట్‌పుట్‌లో కాంస్య పతకం సాధించిన జాతీయ స్థాయి క్రీడాకారుడిగా గుర్తింపు పొందారు.అండర్-20 విభాగంలోనే ఎం.అక్షయ సింధు హామర్ త్రోలో 29.98 మీటర్ల దూరంతో స్వర్ణ పతకం, షాట్‌పుట్‌లో 10.27 మీటర్ల దూరంతో రజత పతకం సాధించారు. ఆమె జాతీయ స్థాయిలో షాట్‌పుట్‌లో నాలుగో స్థానంలో నిలిచిన క్రీడాకారిణిగా ప్రతిభ చాటారు.అండర్-16 విభాగంలో ఎస్. సమన్విత షాట్‌పుట్‌లో 9.67 మీటర్ల దూరంతో రజత పతకం సాధించారు. జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన సమన్విత, చెన్నైలో జరిగిన పోటీల్లో పాల్గొన్నారు.అదే విధంగా టి. రంజిత్ కుమార్, కోచ్, హామర్ త్రోలో 38.92 మీటర్ల దూరంతో రజత పతకం సాధించారు.ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్హాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా విజేతలను అభినందించి, శాలువాతో సత్కరించి, వారి ప్రతిభను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహ రావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జైలులో ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం


మహబూబ్ నగర్, మన ప్రజాపక్షం:గాంధీ జయంతి సందర్భంగా జిల్లా జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ఉ డిస్ట్రిక్ట్ జడ్జి ప్రేమలత ముఖ్యఅతిథిగా హాజరుకాగా, జిల్లా ఎస్పీ డి.జానకి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఖైదీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఖైదీలతో అధికారులు మాట్లాడారు.జిల్లా ప్రిన్సిపల్ ఉ డిస్ట్రిక్ట్ జడ్జి ప్రేమలత మాట్లాడుతూ ఖైదీలు చేసిన తప్పులను పునరావృతం చేయకుండా, జైలు జీవితాన్ని తమలో మార్పు తీసుకురావడానికి ఒక అవకాశంగా భావించాలని సూచించారు. క్రమశిక్షణతో జీవిస్తూ, జైలు నుంచి బయటకు వెళ్లిన అనంతరం సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని



తెలిపారు. న్యాయపరమైన సహాయం అవసరమైన ఖైదీలకు అందుబాటులో ఉన్న న్యాయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఖైదీల సంక్షేమం, వారి పునరావాసం, సమాజంలో తిరిగి గౌరవప్రదమైన జీవితాన్ని ప్రారంభించేలా ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. జైలు శిక్ష అనేది జీవితానికి ముగింపు కాదని, తమలో మార్పు తెచ్చుకొని భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దుకునేందుకు ఒక అవకాశంగా భావించాలని ఖైదీలకు సూచించారు.ఖైదీలు కూడా తమలో సానుకూల మార్పు తీసుకువచ్చి, భవిష్యత్తులో చట్టాన్ని గౌరవిస్తూ మంచి పౌరులుగా జీవించాలని ఎస్పీ ఆకాంక్షించారు. జైలు సిబ్బంది ఖైదీల సంక్షేమం, భద్రతతో పాటు వారి మానసిక, సామాజిక పునరావాసానికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ కాళిదాస్, డిఎల్ఎస్ఏ చైర్‌పర్సన్ ఇందిర,డిఎం అండ్ హెచ్ఓ శ్రీనివాస్, డిఎస్పీ వెంకటేశ్వర్లు తదితర అధికారులు, సిబ్బంది మరియు ఖైదీలు పాల్గొన్నారు.

గాంధీ జయంతి మాంసం బంద్.. జీహెచ్ఎంసీ కమిషనర్‌కు న్యాయపరమైన చిక్కులు

గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు, వధశాలలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు సోమవారం విచారించనుంది. హైకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను కమిషనర్ ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించారని పిటిషనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. హైదరాబాద్, తార్నాకకు చెందిన న్యాయశాస్త్ర విద్యార్థి వడ్ల శ్రీకాంత్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. అక్టోబర్ 2న జీహెచ్ఎంసీ పరిధిలోని గొర్రెలు, మేకలు, పశువుల వధశాలలతో పాటు రిటైల్ మాంసం దుకాణాలను మూసివేయాలని కమిషనర్ సెప్టెంబర్ 30న ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఈ నిర్ణయం హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులను ధిక్కరించడమేనని పిటిషన్‌లో పేర్కొన్నారు. నిబంధనల ఉల్లంఘనకు గానూ కమిషనర్‌పై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టి, రూ. 50,000 జరిమానా విధించాలని ఆయన కోర్టును కోరారు.గతంలో ఇదే అంశంపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, ఈ ఏడాది ఫిబ్రవరి 23న స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని పిటిషనర్ తరఫు న్యాయవాది విజయ్ గోపాల్ పేర్కొన్నారు. చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా పాటిస్తూనే ఇలాంటి ఆదేశాలు జారీ చేయాలని అప్పట్లో కోర్టు స్పష్టం చేసిందని ఆయన గుర్తు చేశారు. గెజిట్ నోటిపై చేయకుండా విధించిన ఈ బంద్, వ్యాపారుల ప్రాథమిక హక్కుకు విరుద్ధమని ఆయన వాదించారు.జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్ ముందు ఈ పిటిషన్‌ను లంచ్ మోషన్ రూపంలో ప్రస్తావించగా, అత్యవసర విచారణకు న్యాయమూర్తి నిరాకరించారు. ఈ పిటిషన్‌పై సోమవారం సాధారణ ప్రక్రియలో విచారణ చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది.



రజనీకాంత్ 'జైలర్ 2' ట్రైలర్‌కు ముహూర్తం ఖరారు..

పండగకు ముందే రానున్న టైగర్!



సూపర్‌స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న 'జైలర్ 2' సినిమాకు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చేసింది. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ అధికారిక థియేట్రికల్ ట్రైలర్‌ను అక్టోబర్ 5, 2026న విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అధికారికంగా ప్రకటించింది. బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన 'జైలర్'కు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో, కళానిధి మారన్ సమర్పణలో సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇప్పటికే యూట్యూబ్‌లో ఈ సినిమా పేరుతో అనేక ఫ్యాన్-మేడ్, కాన్సెప్ట్ ట్రైలర్లు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో, అక్టోబర్ 5న రాబోయేది అఫీషియల్ ట్రైలర్ అని మేకర్స్ స్పష్టతనిచ్చారు. ఈ చిత్రంలో రజనీకాంత్ మరోసారి తన ఐకానిక్ 'టైగర్' ముత్తువేల్ పాండియన్ పాత్రలో కనిపించి ప్రేక్షకులను అలరించనున్నారు.ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ అందిస్తున్న సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఇప్పటికే విడుదలైన 'హుకుమ్ రీలోడెడ్' థీమ్ సాంగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది.తారాగణం పరంగా కూడా ఈ సీక్వెల్ మరింత భారీగా ఉండనుంది. ఎస్.జె. సూర్య, విద్యాబాలన్, మిథున్ చక్రవర్తి ముఖ్య పాత్రలు పోషిస్తుండగా, తొలి భాగంలో అదరగొట్టిన మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్‌లతో పాటు ఈసారి విజయ్ సేతుపతి కూడా ప్రత్యేక అతిథి పాత్రలో మెరవనున్నారు. దీంతో 'జైలర్ 2'పై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



SPORTS

ఆసియా క్రీడల్లో తొలిసారి భారత్–పాక్ పోరు..

బంగారు పతకం కోసం హైఓల్టేజ్ సమరం!



ఆసియా క్రీడల్లో భారత్–పాకిస్థాన్ క్రికెట్ జట్లు తొలిసారి తలపడబోతున్నాయి. అదీ ఏకంగా బంగారు పతకం కోసం! జపాన్‌లోని నిషిన్‌లో ఉన్న కరోగి స్పోర్ట్స్ పార్క్‌లో శనివారం జరగనున్న పురుషుల క్రికెట్ ఫైనల్లో చిరకాల ప్రత్యర్థులు అమీతుమీ తేల్చుకోనున్నారు. 2023 హాంగ్‌జౌ ఆసియా క్రీడల్లో భారత్ స్వర్ణం సాధించింది. ఇప్పుడు అదే పతకాన్ని నిలబెట్టుకోవాలని పూర్తి విశ్వాసంతో బరిలోకి దిగుతోంది.భారత్ ఇప్పటివరకు ఆసియా క్రీడల క్రికెట్‌లో రెండోసారి మాత్రమే పాల్గొంటోంది. హాంగ్‌జౌ తర్వాత ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో పాకిస్థాన్‌తో తలపడే అవకాశం రాలేదు. వర్షం కారణంగా ఇరు జట్ల క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లు రద్దయ్యాయి. దీంతో సెమీఫైనల్స్‌లోనే ఈ టోర్నీలో తొలిసారి మ్యాచ్ ఆడాయి.

ఇషాన్ ధనాధన్ ఇన్నింగ్స్

శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో భారత్ అదరగొట్టింది. ఇషాన్ కిషన్ 46 బంతుల్లోనే 80 పరుగులు బాదాడు. ఐదు సిక్సర్లు, నాలుగు ఫోర్లు కొట్టాడు. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 21 బంతుల్లో 38 పరుగులతో మెరుపు ఆరంభం అందించాడు. దీంతో భారత్ 20 ఓవర్లలో 169/7 పరుగులు చేసింది.భారత్ బౌలింగ్‌లోనూ శ్రీలంకను చిత్తు చేసింది. జస్‌ప్రీత్ బుమ్రా 2/7తో విజృంభించాడు. అక్షర్ పటేల్ 2/8, అభిషేక్ శర్మ 2/2తో రాణించారు. భారత బౌలర్ల ధాటికి శ్రీలంక 45 పరుగులకే ఆలౌటైంది. దీంతో భారత్ 124 పరుగుల భారీ విజయం సాధించి ఫైనల్ చేరింది.

పాక్ కూడా జోరులోనే..

బంగ్లాదేశ్‌తో జరిగిన సెమీఫైనల్లో పాకిస్థాన్ నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బంగ్లాదేశ్‌ను 111/7కే పరిమితం చేసింది. సైమ్ అయూబ్ బౌలింగ్‌లో రెండు ఓవర్లు వేసి మూడు పరుగులే ఇచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. లక్ష్య ఛేదనలో పాక్ 76/4తో కాస్త ఒత్తిడిలో పడింది. అయితే అబ్దుల్ సమద్ 22 పరుగులు బాదిన ఓవర్‌లో మ్యాచ్ మలుపు తిరిగింది. చివరకు 12వ ఓవర్లో హసన్ నవాజ్ ఫోర్‌తో పాక్ విజయాన్ని ఖరారు చేశాడు.

ఎప్పుడు.. ఎక్కడ?

భారత్–పాకిస్థాన్ ఫైనల్ శనివారం జరగనుంది. నిషిన్‌లోని కరోగి స్పోర్ట్స్ పార్క్ వేదిక. టీవీలో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో, ఆన్‌లైన్‌లో సోనీలివ్‌లో మ్యాచ్‌ను వీక్షించవచ్చు.

టీమిండియా జట్టు:

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, శివమ్ దూబే, తిలక్ వర్మ, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వైభవ్ సూర్యవంశీ, యశ్ ఠాకూర్, విప్రజ్ నిగమ్.

పాకిస్థాన్ జట్టు:

సాహిబ్‌జాదా ఫర్హాన్ (కెప్టెన్), అబ్దుల్ సమద్, అబ్రార్ అహ్మద్, అహ్మద్ డానియల్, అకీఫ్ జావేద్, అలీ రజా, అరాఫత్ మిన్హాస్, హైదర్ అలీ, హసన్ నవాజ్, మాజ్ సదాఖత్, సాద్ మసూద్, సైమ్ అయూబ్, సుఫ్యాన్ మొకీమ్, ఉస్మాన్ ఖాన్, మహ్మద్ వసీమ్ జూనియర్.

2023 ఓటమి మరిచిపోలేదు..

2027 వరల్డ్‌కప్‌పై గిల్ గురి!



2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన ఓటమి టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను ఇంకా వెంటాడుతూనే ఉంది. 2027 ప్రపంచకప్‌లో ఆ లోటును పూడ్చుకోవాలని గిల్ భావిస్తున్నాడు. వచ్చే ప్రపంచకప్ తమకు ఎంతో ప్రత్యేకమని చెప్పిన అతడు.. దేశం తరఫున ప్రపంచకప్ ఆడే అవకాశం ప్రతిసారీ రాదని పేర్కొన్నాడు.2027 వన్డే ప్రపంచకప్ అక్టోబర్ 2న ప్రారంభం కానుంది. నవంబర్ 21న ఫైనల్ జరుగుతుంది. భారత్ తన తొలి మ్యాచ్‌లోనే ఆస్ట్రేలియాను ఢీకొట్టనుంది. అక్టోబర్ 7న కేప్‌టౌన్‌లో ఈ మ్యాచ్ జరగనుంది. 2023 ప్రపంచకప్ ఫైనల్లో అహ్మదాబాద్‌లో ఆస్ట్రేలియా చేతిలోనే భారత్ ఓడిన విషయం తెలిసిందే."2023 ప్రపంచకప్‌లో మేం చాలా బాగా ఆడాం. టోర్నీ మొత్తం చూస్తే మేమే అత్యుత్తమ జట్టులా కనిపించాం. కానీ ప్రపంచకప్‌లో ఒక్క మ్యాచ్ సరిగ్గా ఆడకపోయినా ఫలితం మారిపోతుంది. ఆ మ్యాచ్ ఫైనల్ అయితే మరింత బాధగా ఉంటుంది. అందుకే 2027 ప్రపంచకప్‌ను మేం పూర్తి చేయాల్సిన పనిగా చూస్తున్నాం" అని గిల్ చెప్పాడు.దేశం తరఫున ప్రపంచకప్‌లో ఆడే అవకాశాలు చాలా పరిమితంగా ఉంటాయని గిల్ అన్నాడు. "కెరీర్‌లో ఎన్ని ప్రపంచకప్‌లు ఆడగలమో చెప్పలేం. అందుకే దేశం తరఫున ప్రపంచకప్‌లో ఆడే ప్రతి అవకాశం ప్రత్యేకమే. మరోసారి ఈ అవకాశం దక్కడం ఆనందంగా ఉంది" అని గిల్ పేర్కొన్నాడు.కెప్టెన్సీపై కూడా గిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత్‌కు కెప్టెన్ కావాలనేది చిన్నప్పటి తన కల కాదని, దేశం తరఫున ఆడుతూ మ్యాచ్‌లు గెలిపించాలన్నదే తన కోరిక అని చెప్పాడు. ఇప్పుడు కెప్టెన్సీ బాధ్యత రావడంతో దాన్ని గౌరవంగా స్వీకరించానని తెలిపాడు.వ్యక్తిగత రికార్డుల కంటే జట్టు విజయమే తనకు ముఖ్యమని గిల్ స్పష్టం చేశాడు. వన్డేల్లో నంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచినప్పుడు సంతోషంగా అనిపించిందని, అయితే ఇప్పుడు ర్యాంకింగ్స్‌పై పెద్దగా దృష్టి పెట్టడం లేదని చెప్పాడు. మైదానంలోకి దిగిన ప్రతిసారీ జట్టును గెలిపించేందుకు తనవంతు కృషి చేయడమే తన లక్ష్యమని వెల్లడించాడు.